www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు


జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక - 44 గురువారం18 ఏప్రిల్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## అయోధ్య రాముడికి సూర్యతిలకం..

**ఏప్రిల్17 ప్రజావినికిడి:**
అయోధ్యలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఉదయం 3.30 గంటలకు బ్రహ్మీ ముహూర్తంలో స్వామివారిని మేల్కొలిపారు. మంగళహారతి, దివ్యాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత తొలి శ్రీరామ నవమి కావడంతో వేడుకలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3.30 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో స్వామివారిని మేల్కొలిపారు. మంగళహారతి, దివ్యాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. ఇవాళ నవమి సందర్భంగా రాత్రి 11గంటల వరకూ రామ్‌లల్లా దర్శనాలు కొనసాగనున్నాయి. మరోవైపు ఈరోజు మధ్యాహ్నం 12.16 గంటలకు సూర్య కిరణాలతో బాలరాముడి నుదుటన తిలకం దిద్దారు.. ఈ అపూర్వ ఘట్టం నాలుగు నుంచి ఐదు నిమిషాల వరకు సాగింది. బాలరాముడి నుదుటిన సూర్యకిరణం వాలిన ఈ ఘట్టాన్ని వేలాది మంది భక్తులు ప్రత్యక్ష్యంగా తిలకించి పులకించి పోయారు..

## బీఆర్ఎస్ పునాదులు లేకుండా చేస్తాం

### -మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### -మా ప్రభుత్వాన్ని కూలుస్తామంటే చూస్తూ ఊరుకోం



**ఏప్రిల్17 ప్రజావినికిడి:**
నల్లగొండ: 'కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బీఆర్ఎస్ పార్టీ పునాదులు లేకుండా చేస్తాం.కాంగ్రెస్ కార్యకర్తలు పదేళ్ల పాటు కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మీరు మా ప్రభుత్వాన్ని కూలగొడతామంటే చూస్తూ ఊరుకోరు'అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.'కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుంది.. రేవంత్ బీజేపీలోకి పోతాడు అని కేటీఆర్ అంటే.. రాజకీయాలు తెలియని బచ్చాగాడులే అనుకున్నాం. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నీవు.. ప్రజాస్వామ్య బద్ధంగా పూర్తి మెజార్టీతో ఏర్పడిన ప్రభుత్వం సంవత్సరంలో పడిపోతుందని ఏ విధంగా అన్నావు'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నించారు. 'మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఏం కుట్రలు చేస్తున్నావు. మేము గేట్లు తెరిస్తే 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక మిగిలేది కుటుంబంలోని మీ బంధువులైన ఎమ్మెల్యేలే'అని మంత్రి అన్నారు. 'నీ కూతురు లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉంది. ఇంకా బుద్ధి రాలేదా'అని మండిపడ్డారు. అవినీతి కేసుల్లో తండ్రీ కొడుకులు జైలుకు పోక తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి, భార్యాభర్తలు మాట్లాడుకునే మాటలు విన్న నీచులని విమర్శించారు.'కేసీఆర్ మమ్మల్ని వెంటాడతా అంటుండు. ఆయన ముసలోడు. మాకు ఏ కట్టే అవసరం లేదు. మేముబలంగా ఉన్నాం. మేమే వెంటాడి వేటాడతాం'అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో కేసీఆర్ పాత్ర కూడా ఉందని ఆరోపించారు. జూన్ 5 నుంచి పాలన స్పీడ్ చేస్తామని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. రూ.2 లక్షల రుణమాఫీని కూడా అమలు చేస్తామని చెప్పారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణకు రంగం సిద్ధం



## ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరణ

**ఏప్రిల్17 ప్రజావినికిడి:**
హైదరాబాద్: రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) గురువారం నోటిఫికేషన్ జారీ చేయనుంది.గురువారం నుంచి ఈ నెల 25 వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. ఆదివారం మాత్రం స్వీకరించరు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు 645 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. తుది పోరులో 443 మంది నిలిచారు.

### 30న తుది ఓటర్ల జాబితా

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో నాలుగో దశలో పోలింగ్ నిర్వహించేందుకు ఈసీ నిర్ణయించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 3,30,21,735 మంది ఓటర్లు ఉన్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. ఈ నెల 15వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఫిబ్రవరి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు అందిన దరఖాస్తుల్లో అర్హులకు ఈ నెల 30వ తేదీలోగా ఓటుహక్కు కల్పించనున్నారు. అదేరోజు రూపొందించిన ఓటర్ల జాబితానే పోలింగ్‌కు ప్రామాణికంగా తీసుకుంటారు.

### భారీ బందోబస్తు..

ఎన్నికల సందర్భంగా భారీగా పోలీసు బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. తెలంగాణకు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్న నేపథ్యంలో నిఘాను విస్తృతం చేశారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. ఎన్నికల బందోబస్తు కోసం సుమారు 60 వేల మంది సిబ్బందిని వినియోగించాలని ఈసీ నిర్ణయించింది. సుమారు 75 నుంచి 100 కంపెనీల వరకు కేంద్ర సాయుధ బలగాలను రాష్ట్రానికి పంపేందుకు కసరత్తు చేస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, లోక్‌సభ ఎన్నికలనూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఉన్నతాధికారి ఒకరు బుధవారం తెలిపారు.




### 35,666 పోలింగ్ కేంద్రాలు

రాష్ట్రంలో 35,666 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనంగా సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సైతం ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ బృందం అన్ని ఏర్పాట్లు చేసింది. డబ్బు ప్రభావాన్ని నియంత్రించేందుకు విస్తృత నిఘా పెట్టింది. ఇప్పటివరకు సుమారు రూ.130 కోట్ల విలువ చేసే నగదు, మద్యం, వివిధ రకాల వస్తువులను స్వాధీనం చేసుకుంది. ఎన్నికల పర్యవేక్షణకు వివిధ రాష్ట్రాలకు చెందిన 49 మంది సీనియర్ అధికారులను పరిశీలకులుగా ఈసీ నియమించింది.

## అంబర్ పేటలో అట్టహాసంగా సీతారాముల కళ్యాణం...

పాల్గొన్న మాజీ ఎంపీ వీహెచ్,రోహిన్ రెడ్డి శంభుల దంపతులు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):ఏప్రిల్ 17,శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ పి.సి.సి అధ్యక్షులు వి.హనుమంతరావు మరియు అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ తో కలిసి పాల్గొని శ్రీ సీతారాముల ఆశీర్వచనాలను తీసుకోవడం జరిగింది.

## గోవింద్ వంశీయుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..





ప్రజావినికిడి,(అమ్రాబాద్):
అమ్రాబాద్ శ్రీ కోదండ రామాలయం వారి దేవాలయంలో గోవింద్ వంశీయుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గోవింద్ వంశీయులు సుమారు 100 మందికి పైగా పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. తదనంతరం గోవిందు వంశీయులకు స్థానిక దేవాలయ అర్చకులతో ఆశీర్వచనాలతో శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇక్కడ గోవిందు వంశీయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి మెలిసి భోజనాలు స్వీకరించారు భోజన తాంబూలం స్వీకరించిన తర్వాత గోవిందు వంశీయులు మాట్లాడుతూ మేము జన్మించిన మా స్వగ్రామంలో ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిపించడం మాకు ఎంతో అదృష్టకరమని ఎన్నో జన్మల పుణ్యం చేస్తే కానీ మాకుఈ కళ్యాణ మహోత్సవం జరిపించే పుణ్యం లభించిందని వారు అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాశీ విశ్వనాథ దేవాలయంలో రాములోరి కళ్యాణం..



ప్రజావినికిడి,(నాంపల్లి):శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా చూడ ముచ్చటగా కల్యణం నిర్వహించారు.బలరాం జయమ్మ,బాలసుందర్ కళ్యాణి లు,శ్రీ సీతారాముల ఈ కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే హన్ మాన్ మాలధారణ చేసిన భక్తులు,మహిళలు పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## దానవాయిగూడెంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

**అన్నదాన కార్యక్రమం.. దానధర్మ ప్రదాత తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం.. భారీగా పాల్గొన్న భక్తులు..**



ప్రజావినికిడి,(ఖమ్మం):ఏప్రిల్ 17,
ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెంలో వంద సంవత్సరాల క్రితం వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ పురాతన దేవాలయంకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ 100 గజాలు తన సొంత స్థలం దానం చేసి,సొంత ఖర్చులతో మరియు కొంతమంది దాతల సహకారంతో గుడి నిర్మాణం చేసిన దానధర్మ ప్రధాత ఎస్ వి గౌడ్ శ్రీ వీరాంజనేయస్వామి వారి గుడిలో శ్రీరామనవమి కళ్యాణంలో కుటుంబ సమేతంగా పాల్గొని భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన సతీమణి శ్రీమతి శ్రీదేవి కుటుంబ సభ్యులు గోపి,దుర్గా (అమ్ము),నరేష్ తదితరులు సీతారామచంద్రస్వామి వారి కళ్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఎస్ వి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రజలందరికీపవిత్రమైన శ్రీరామనవమి సందర్భంగా భక్తులనుద్దేశించి సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ,ఈ పండుగను ప్రగాఢమైన భక్తితో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ప్రేమ,సామరస్యానికి ప్రతీకగా ఈ పర్వదినం నిలుస్తోందని, శ్రీరాముడి ఆదర్శప్రాయ జీవితం నుంచి స్ఫూర్తి పొందుదామని, రాష్ట్రమంతా పాడి పంటలతో సుభిక్షంగా, వెలుగొందేలా,అందరూ ఆనందంతో జీవించేలా సీతారాముల కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్,భారీగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## దుర్గా నాగలక్ష్మి దేవాలయం లో మజ్జిగ వితరణ..



ప్రజావినికిడి,(కోటి):
కోటి ఇసమియా బజార్ లో గల దుర్గా నాగలక్ష్మి దేవాలయం లో బుధవారం నాడు శ్రీ రామనవమిని పురస్కరించుకుని దేవాలయం కమిటీ వారు చల్లని మజ్జిగ వితరణ చేశారు. ఈవితరణ కార్యక్రమంలో అఖిలేష్ గౌడ్,కృష్ణ గుప్త, మీనాక్షి,పద్మ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## గోపికృష్ణ మృతి మరువకముందే మరొకరు బలి..

**అంతర్రాష్ట్ర బదిలీలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి... :గోపికృష్ణ సంస్మరణ సభలో గతంలోనే టీఎన్జీవో నేతల విజ్ఞప్తి..**



ప్రజావినికిడి,(హైదరాబాద్):ఏప్రిల్ 17: అంతర్రాష్ట్ర బదిలీలపై గత ప్రభుత్వం చేసిన తాత్సరం వలన దాదాపు 45 మంది బలవన్మరణాలకు మరియు ఎన్నో అనారోగ్య కారణాలతో పాటు గుండెపోటుతో మరణించడానికి కారణాలు పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవలే మరణించిన కీర్తిశేషులు గోపి కృష్ణ మరణం యొక్క విషాదం నుంచి కోల్కోనక ముందే, ఆంధ్రలో డిజిపి ఆఫీసులో పనిచేస్తూ, రెండు రోజుల క్రితం మానసిక ఆందోళనతో ఒత్తిడికి గురై మృతి చెందిన సూపరింటెండెంట్ అనిల్ కుమార్ మరణం ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న తెలంగాణా ఉద్యోగులందరిని దిగ్భ్రాంతికి గురి చేసిందని వారు ఆరోపిస్తున్నారు.నెల రోజుల క్రితం మృతి చెందిన గోపి కృష్ణ సంస్మరణ సభలోనే టీఎన్జీవో నేతలు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు శ్రీనివాస్ రావు టీజీవో అధ్యక్షులు మరియు టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి పంతులు హరికృష్ణ మొదలైన వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యో గులను ధైర్యంగా ఉండవలసిన అవసరం ఉందని,మరొక బలిదానం జరగకూడదని విజ్ఞప్తి చేసిన నెల రోజులకే మరొక ఉద్యోగి తెలంగాణా ఉద్యోగులను అందరినీ తెలంగాణకు తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆంధ్రలో పని చేసే తెలంగాణ స్థానికత గల వారిని తీసుకు రావడానికి సుముఖతను వ్యక్తప రిచినప్పటికీ గత ప్రభుత్వం హామీలు ఇచ్చి తీసుకురాక పోవడం వల్ల ఈ హామీ కూడా అలా అవుతుందనే ఆలోచనతో అనేకులు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని, పలువురు సందేహం వ్యక్తపరుస్తున్నారని అన్నారు.ఎన్నికల షెడ్యూలు ముగిసిన తర్వాత ఈ ప్రభుత్వం కచ్చితంగా ఆంధ్రలో పనిచేసే తెలంగాణ స్థానిక ఉద్యోగులందరికీ తెలంగాణకు తీసుకు వస్తుందన్న ఆశాభావాన్ని అక్కడ ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారని, అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం మాట నిలబెట్టు కునే ప్రభుత్వం కనుక ఎవరు కూడా అధైర్య పడకుండా,రెండు మూడు నెలలు ఓపిక పట్టినట్లయితే సొంత రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని అని టీ న్యూస్ అధ్యక్షులు అలాగే ప్రధాన కార్యదర్శి బీ.లక్ష్మీనారాయణ మరియు వి.అంజయ్య మరియు ఉపాధ్యక్షుడు బైరిశెట్టి మహేందర్ రావు పటేలు లు ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టీఎన్జీవో అధ్యక్షులు అధ్యక్షులు మారం జగదీష్ తగు చొరవ తీసుకోవాలని గోపికృష్ణ సంస్మరణ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఇసామియా బజార్ లో శ్రీ సీతారాముల కళ్యాణం..



ప్రజావినికిడి,(కోటి):
జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాలు ఇసామియా బజార్ లో శ్రీ సీతారాముల కళ్యాణం కన్ను ల పండుగగా చూడ ముచ్చటగా కల్యణం నిర్వహించారు.ఈ శ్రీ సీతారాముల కళ్యాణం లో ఎం.మోహన్,కృష్ణ వాసు,ఆనంద్,సతీష్ గౌడ్,జి.మోహన్,నవీన్ గౌడ్,రవింధర్,జనరల్ సెక్రటరీ బి.సదానందం, వెంకట్ భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీరామనవమి పురస్కరించుకుని అన్నదానం..



ప్రజావినికిడి,(కోటి):ఇసామియా బజార్ లోమార్వాడీల గుడి శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎం.చంద్రమౌళి,బాల లక్ష్మీ,దంపతులు పూజ కార్యక్రమం నిర్వహించారు.ఎం.సంపత్ కుమార్, పల్లవి,సమన్వీత ఆరాద్యా,సంరంబ్ అవ్యాన్.పాల్గొన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పెద్ధసంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణం తిలకించారు.

## షాద్ నగర్ పట్టణంలో శ్రీరాముని శోభాయాత్ర...



ప్రజావినికిడి,(షాద్ నగర్):బుధవారం రోజు శ్రీరామనవమిని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో హిందు వాహిని ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని రాష్ట్ర నాయకులు బండారి రమేష్,బిజెపి రాష్ట్రనాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేష్,రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి ప్యాట అశోక్,బిజెపి షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కొరముని హరి భూషణ్ ఉపాధ్యక్షులు మల్చలం రాము,పట్టణ ప్రముఖులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ కళ్యాణం..

### అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున కుల బంధువులు హాజరు..




ప్రజావినికిడి,(కాచిగూడ):
ఏప్రిల్ 17, కాచిగూడలోని మున్నూరు కాపు సంఘం భవనంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణంలో కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు తోట రఘు,దామెర జ్ఞానేశ్వర్ రావు,కట్టెల సుభాష్, మహాసభ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్,మణికొండ రమేష్,కోశాధికారి హనుమంతరావు, మంగు ఆనంద్,ఆకుల రామారావు,పెద్ది పెంటయ్య,కందికట్ల భాస్కర్,చెలిమెల రమేష్,అనంతుల ప్రహ్లాద్,తిరుపతి,బిళ్ళ కంటి రవి,మించు ఆనంద్,సప్పిడి శ్రీను, ఆకుల నర్సింగరావు, లవంగాల అనిల్, బోనగిరి రమేష్, ఏనుగుల మాణిక్ ప్రభు,దేవేష్ కుమార్, రాధాకృష్ణమూర్తి హజారే రామ్మోహన్, కంచుకోట్ల ప్రకాష్, జితేందర్,కొంతం సురేష్,శ్రీకాంత్,కొరివి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులు తోట రఘు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో వందలాదిగా కుల బంధువులు హాజరయ్యారు.

# అమ్మపల్లి దేవాలయంలో కళ్యాణం కమనీయం..

### సీతా రామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం..
### పట్టువస్త్రా లు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్..




ప్రజావినికిడి,(శంషాబాద్):ఏప్రిల్ 17,
రంగా రెడ్డి జిల్లా, శంషాబాద్ మండల నర్కుడ,అమ్మపల్లిలొ శ్రీరామ నవమి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కోడ అమ్మ పల్లి లో సీతారామ కల్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. అమ్మపల్లి దేవాలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగాయిసీతారామ కళ్యాణోత్సవానికి పట్టువస్త్రా లు, ముత్యాల తలంబ్రాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు శంషాబాద్ పరిసరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తిరుకల్యాణ బ్రహ్మో త్సవాల సందర్భంగా బుధ వారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు,మంగళ శాసనం,అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తు లను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య దేవాలయం లోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు.సింహాసనంపై సీతారామ చంద్ర స్వాములను ఆసీను లను చేశారు.తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్యే' అన్న సంక ల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు.
మోక్షబంధం,ప్రతిసర బంధనం,ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం,పాద ప్రక్షాళన,పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు.
కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం,చింతాకు పతకం,కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు,లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మండల జడ్పీటీసి నీరటి తన్వి రాజ్ ముదిరాజ్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి సతీష్, ఎంపీటీసీ గౌతమి అశోక్,నర్కుడ మాజీ సర్పంచ్ సునగంటి సిద్ధులు,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ శివాజీ,స్థానిక నాయకులు ఎన్ శేఖర్ ముదిరాజ్,గుండాల విశ్వనాథం,సందనవెల్లి శ్రీనివాస్,ఎన్ జంగయ్య,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్,బుక్క వేణుగోపాల్,రాజేందర్ కంటెస్టింగ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ ,నాన్న వాళ్ళ కుమార్,మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్, కిషోర్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు శీను,బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎస్ రవి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అసామాన్య ప్రజ్ఞ చూపించిన మహావ్యక్తి శ్రీరాముడు..

### టిఆర్ఎస్ యువనేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..
### షాద్ నగర్ శోభాయాత్రలో పాల్గొన్న నవీన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
తల్లిదండ్రుల మాటను తచ తప్పక పాటించడం, సోదరులను అత్యంత ఆదరంగా చూడటం, తన భార్యను అత్యంత ప్రేమించడం,తన పాలనలో ప్రజలను తన కన్న బిడ్డల్లా చూడటం,వారికి ఎటువంటి కష్టాలు లేకుండా పాలించడం
ఇలా అసామాన్య ప్రజ్ఞ చూపించిన మహావ్యక్తి శ్రీరాముడు అని షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత,మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్.నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ రామ శోభాయాత్ర కార్యక్రమానికి నవీన్ రెడ్డి తోపాటు రవీందర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా హిందూ వాహిని నాయకుడు చెట్ల వెంకటేష్ నవీన్ రెడ్డి తదితరులను సన్మానించారు.
ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ, దుష్టులను శిక్షించడానికి,ధర్మాన్ని రక్షించడానికి ఎంతదూరమైనా వెళ్ళటం వంటి సద్గుణాలు మూర్తీభవించిన వ్యక్తి శ్రీరామచంద్రుడని అన్నారు.స్త్రీ వ్యామోహం,ధన వ్యామోహం,పదవీ వ్యామోహం వంటి దుర్గుణాలు లేని వ్యక్తి కనిపించడం చాలా అరుదనీ కానీ విలువలకు పట్టం కట్టే మన సనాతన భారతదేశంలో ఈ అన్ని గుణాలు కలిగిన వ్యక్తులు అనేకులు ఉన్నారని చెప్పారు. కానీ వారందరికీ ఆదర్శం నాటి శ్రీరాముడని పేర్కొన్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున



శోభాయాత్ర చేపట్టడం పట్ల హిందు వాహిని నిర్వాహకులనీ అభినందించారు.



# రాములోరి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొ న్న మల్చలం రాము దంపతులు..



ప్రజవినికిడి(షాద్ నగర్):బుధవారం రోజు శ్రీరామనవమి పురస్కరించుకొని హిందువుల ఆరాధ్య దైవం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణంలో భాగంగా హాజీపల్లి రోడ్డులో గల అభయ ఆంజనేయస్వామి గుడిలో అర్చకులు ఎం. సి.హెచ్ శర్మ పంతులు ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణం చూడముచ్చటగా నిర్వహించడం జరిగింది.తదనంతరం భక్తులకు అన్నప్రసాదర వితరణ లో టెంపుల్ కమిటీ సభ్యులు విజయనగర్ కాలనీ వెంకటరమణ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ యజ్ఞలు చేయాలి..




ప్రజావినికిడి, (కాచిగూడ): శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని అఖండ భారత్ సేన అధ్యక్షుడు విజయ్ పాల్ ఆధ్వర్యంలో శ్రీ రామ కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.ఈకార్యక్రమంలో భాగంగా 400 మందితో కలసి యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ పాల్ మాట్లాడుతూ, భారత దేశంలో నాలుగు మూలల యజాన్ని నిర్వహించాలన్నారు. సనాతన ధర్మంలో శ్రీ కృష్ణుడు కూడా యజం చేయడం వల్ల అన్ని అభిష్టాలు నెరవేరుతాయని గుర్తు చేశారు.యజ యాగాదులు చేసినంత వరకు భారత దేశానికి ఏమి జరుగలేదన్నారు. ఎప్పుడైతే యజాలు మరిచారో అప్పటి నుండి మన దేశంలో శత్రువులు ఎక్కువయ్యారని అన్నారు.కాబట్టి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలంటే,మళ్లీ రామ రాజ్యం కావాలంటే ప్రతి ఒక్కరూ రామ నామ స్మరణ చేయాలని అలాగే ప్రతి ఒక్కరూ యజాలను చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శోభాయత్రను భక్తుల కోలాహల మధ్య బ్యాండ్ బాజాలతో ప్రారంభించారు.ఈ యాత్రను ఇసామివ్ బజార్ నుండి ప్రారంభమై చెప్పుల్ బజార్,లింగంపల్లి చౌరస్తా,కాచిగుడా చౌరస్తా గుండా ఆర్య సమాజం సుల్తాన్ బజార్ కు చేరుకుంది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధరం పాల్, సత్య పాల్,విజయ్ పాల్,అశ్విన్ యాధవ్ అజయ్ పాల్,యష్ పాల్,అభినవ్ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రామయ్య కల్యాణం..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట డివిజన్ లోని ప్రేమనగర్ శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో బుధవారం శ్రీరాముని కల్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.ఈ సందర్భంగా విశ్వ భారతి యూత్ అసోసియేషన్ వారి ఆహ్వాన మేరకు సీతారాముల కల్యాణ మహెూత్సవానికి బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ, ప్రజలందరికీ సీతారాముల వారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పురోహితులు ఆచార్య ఆత్రేయ,పవన్ కుమార్,సాగర్, మహేష్,సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపల్లి సీతా రామచంద్ర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీటీసీ గౌతమి అశోక్..

ప్రజావినికిడి,(శంషాబాద్):ఏప్రిల్ 17,
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామం అమ్మపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయం లో శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణోత్సవంలో శంషాబాద్ ఎంపీటీసీ గౌతమి అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిటిసి గౌతమి అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందరికీ అంతా మంచి జరగాలని సీతారాములను ప్రార్థించారు.ఈ కార్యక్రమంలోశంషాబాద్ మండల జడ్పీటీసి నీరటి తన్వి రాజ్ ముదిరాజ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి. సతీష్,ఎంపీటీసీ గౌతమి అశోక్,పాక్స్ డైరెక్టర్ శివాజీ,స్థానిక నాయకులు ఎన్ శేఖర్ ముదిరాజ్,గుండాల విశ్వనాథం,సందనవెల్లి శ్రీనివాస్,ఎన్ జంగయ్య పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# శ్రీరాముడు ఆదర్శంగా నిరంతరం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలి.

**షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” షాద్ నగర్ లో శ్రీరామ నవమి శోభాయాత్ర..**
**శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ హాజరైన నియోజకవర్గ అతిరథ మహారథులు**
**హిందూ వాహిని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శోభాయాత్ర**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రతి ఒక్కరి జీవితంలో ప్రణాళికలు కలిగి ఉండకపోతే.. ఏ ఆశయం ఫలించదనీ విజయవంతమైన పాలకుడు నిరంతరం ముందస్తు ప్రణాళికలను రూపొందించుకుంటాడని శాస్త్రాలు చెబుతున్నాయనీ శ్రీ రాముడు ముందస్తు ప్రాణానికలతోనే రాజ్యాన్ని పాలించి దేశాన్ని సుభిక్షంగా ఉంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి శ్రీ రామ శోభాయాత్ర ప్రారంభం అయింది.హిందు వాహిని ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శోభాయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ తో పాటు విహెచ్.పీ నేత బండారు రమేష్, బిజెపి నేత అందె బాబయ్య, కాంగ్రెస్ నేతలు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,చెంది తిరుపతి రెడ్డి,హిందు వాహిని నేత చెట్ల వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజ్ గౌడ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య,రాయికల్ శ్రీనివాస్,అందె శ్రీకాంత్,రాజేందర్ రెడ్డి, లింగారెడ్డి గూడా అశోక్ మహబూబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శోభాయాత్రను ఎమ్మెల్యే కాషాయ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,శ్రీరాముడు జీవితం,



వ్యక్తిత్వం,పాలన అందరూ ఎప్పటికీ గుర్తుంచుకునేది. అతడు అనంతమైన శక్తులు కలిగి ఉన్నాడు. రాముడు యుద్ధాన్ని సైతం వినయంగా ఎదుర్కొన్నాడు. తాను తప్పు చేస్తే%ెా% యావత్ దేశం తప్పు దారిలో నడుస్తుందని భావించాడనీ, కాబట్టి మీరు కూడా జీవితంలో ఏ ప్రాంతంలోనైనా.. ఇళ్లైనా.. ఆఫీసైనా మీ వ్యక్తిత్వం ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని గుర్తుంచుకోండి అన్నారు.అతని విలువలు,వ్యూహం, నమ్మకం,ప్రోత్సాహం, ఓపికగా వినడం, పారదర్శకతతో ఉంటుందనీ సీతను రావణుడి చెర నుంచి విడిపించడానికి వానరుల సైన్యానికి నాయకత్వం వహించి పెద్ద బృందాన్ని తయారు చేశాడని రావణుడిపై విజయం సాధించాడని చరిత్రను గుర్తు చేశారు.రాముడు తన జీవితంలో ప్రతి



పనిని ముందస్తు ప్రణాళికలతో పూర్తి చేశాడని రుషులను భయవిముక్తులను చేసి,సుగ్రీవుని రాజుగా చేసి వారి మద్ధతు పొందాడని లంకపై వారధిని నిర్మించడం అంత తేలికైన విషయం కాదు.మరోవైపు రావణుడు అతని సైన్యం కూడా శక్తివంతమైంది. అతనితో యుద్ధం అంత సులభం కాదు. కానీ,శ్రీ రాముడి ముందుస్తు ప్రణాళికతో లంకాధిపతిపై గెలిచాడని అన్నారు. శోభాయాత్ర సందర్భంగా స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద రాత్రికి ఈ శోభాయాత్ర ముగుస్తుంది.యువత తండోపతండాలుగా ఈ కార్యక్రమానికి తరలివచ్చారు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున శోభాయాత్ర కొనసాగుతుంది.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి..

**ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కాంగ్రెస్ పార్టీదే.. జాతీయ స్థాయిలో ఆర్యవైశ్యులను ఏకం చేస్తాం. :ఉప్పల శ్రీనివాస్ గుప్త..**

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..





ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆలిండియా జాతీయ కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ) జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి తెలిపారు.తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టీఎస్ టీడీసీ)మాజీ చైర్మన్,ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే తెలంగాణ ప్రెసిడెంట్, ఉప్పల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా బీఆర్ఎస్ ను వీడి,కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.బుధవారం గాంధీ భవన్ లో రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,తెలంగాణ పీసీసీ జనరల్ సెక్రెటరీ కుమార్ రావుల ఆధ్వర్యంలో రోహిత్ చౌదరి సమక్షంలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరగ,రోహిత్ చౌదరి శ్రీనివాస్ గుప్తాకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రోహిత్ చౌదరి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు పరిచిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాల్లో విజయకేతనం ఎగుర వేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, కేంద్రంలో ఈ దఫా ఇందిరమ్మ పాలన రానున్నదని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. తెలంగాణలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.జాతీయ స్థాయిలో ఆర్యవైశ్యులను ఏకం చేసి,ఆర్యవైశ్యులకు మేలు జరిగేలా కాంగ్రెస్ పెద్దలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు విన్నవిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, లోక్ సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ను గెలిపిస్తామని తెలిపారు.ఆరు గ్యారెంటీల పథకం అమలు నచ్చి,కాంగ్రెస్ లో చేరినట్లు ఆయన వివరించారు.
ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త,ఐవీఫ్ కల్చరల్ కమిటీ చైర్మన్ కటకం శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర యూత్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు కట్టా రవికుమార్, ట్రెజర్ నరేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ గుప్త,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సాంబు పాండు గుప్తా, వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ రొంపల్లి సంతోష్ గుప్తా,ఐవీఫ్ రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ లోకేష్ గుప్త, ఐవీఫ్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ వాస రాజేంద్ర ప్రసాద్ గుప్తా, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుంకు లక్ష్మి నారాయణ,రవిప్రకాష్ గుప్తా,కాపర్తి నాగరాజు,శివ, జయకృష్ణ,ఫణి కుమార్,రాజ్ గుప్తా, సురేందర్ విశ్వనాథం, ఎన్ఆర్ఐవిఎ తాటికొండ సతీష్(చికాగో),
డివిజన్ నాయకులు, 33 జిల్లాల వైశ్య నాయకులు, ప్పల యువసేన నాయకులు, వెంకట్,మైనార్టీ నాయకులు మహ్మద్, బాషా,ఆసీఫ్ సహా దాదాపు మూడు వందల మందికి పైగా కాంగ్రెస్ గూటికి చేరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలంగాణ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అనంతుల శ్యామ్,మోహన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ మోహన్ గౌడ్ , అమరావది లక్ష్మీనారాయణ
ఉప్పల స్వప్న,ఉప్పల సాయికిరణ్,సాయి తేజ తదితరులు పాల్గొని, పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## 22న ఆదిలాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభ..

ఉమ్మడి ఆదిలాబాద్ : లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 22న సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం నుండి ఎన్నికల నోటిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ తరఫున ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్ నుండే ఎన్నికల శంఖారావం పూరించగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 22న జరిగే ఎన్నికల రణభేరికి ఆదిలాబాద్ నుండి శంఖారావ0 పూరించనున్నారు.అదే రోజు కాంగ్రెస్ అభ్యర్థి సుగుణ తొలిసెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభలను నిర్వహించగా 22న సీఎం రేవంత్ రెడ్డి సభతో ఎన్నికల వాతావరణ0 వేడెక్కనుంది.

## మామిడి పల్లి గ్రామంలో రాములోరి కళ్యాణం


**గూడూరు శివాలయంలో అఖండ జ్యోతిని వెలిగించిన డీకే అరుణ..**



ప్రజావినికిడి,(నందిగామ):
నందిగామ మండలం మామిడి పల్లి గ్రామంలో శ్రీరాములోరి కళ్యాణంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ పాల్గొని తీర్థ ప్రసాధాలు స్వీకరించడం జరిగింది. అలాగే కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో బిజెపి నాయకులు అత్తపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శివాలయంలో అరుణమ్మ ప్రత్యేక పూజలు నిరహించి ఆఖ%శ%డ జ్యోతిని వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య,అశోక్ గౌడ్, అండాపురం నర్సింహా గౌడ్,పాతపల్లి కృష్ణారెడ్డి,ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,శ్రీనివాస్ రెడ్డి, మల్ చలం మురళి, వంశీకృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవ వివిధ కాలనీ లోని కళ్యాణోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్..





ప్రజావినికిడి,(కొత్తపేట):బుధవారం రోజు శ్రీ రామ నవమి సందర్భంగా కొత్తపేట డివిజన్ లో వివిధ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం స్వామి వారి ఆశీర్వాదాలు తిసుకుని కాలనీ వాసులు అందరికీ శ్రీ రామ నవమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు ఠాకూర్ అశ్విన్ సింగ్, తోట మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వారా రోడ్డు సమీపంలో ముదాఫీర్




వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రోడ్డు సమీపంలో ముదాఫీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిఎల్బీనగర్గా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గాకెఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టారాజశేఖర్ రెడ్డి,లక్ష్మి ప్రసన్న,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,ముద్దగోని జగన్ గౌడ్,సంజయ్,కాజా శ్రీనివాస్,మిట్ట రామ్మోహన్ పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..

**కన్నుల పండుగగా నాగోల్ డివిజన్ లో శ్రీరామనవమి వేడుకాలు**
**నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,**



ప్రజావినికిడి,(నాగోల్):
బుధవారం రోజు నాగోల్ డివిజన్ లో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి...పలు కాలనీలో సీతారాముల కల్యాణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఐదు శతాబ్దాల నిరీక్షణకు ఫలితంగా భవ్య దివ్య అయోధ్య రామ మందిరంలో ఆ దివ్య బాల రాముడు కొలువుదీరడంతో 140 కోట్ల భారతీయుల కల సాకారమైంది. ఈ మహోత్సవ సమయంలో మనమందరం శ్రీరామ నవమిని మరింత వైభవోపేతంగా నిర్వహించుకుందాం.ఆ సీతారాముల చల్లని చూపులు మీ ఇంట ప్రసరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు.
ఈ కార్యక్రమంలో నాయకులు కేశిరెడ్డి పద్మా రెడ్డి,సిద్దల ఐలయ్య,రావుల శ్రీనివాస్ గౌడ్,చంద్రశేఖర్ రావు,శ్రీకాంత్ చౌదరి,నరసింహ,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# సోలిపూర్ డంప్ యార్డుకు మహర్దశ

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" : బయో మైనింగ్ యంత్రం ఏర్పాటు**
**: స్థల సేకరణ చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు**
**: బయోమైనింగ్ కోసం ముందుకు వచ్చిన రాంకీ సంస్థ**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ ప్రాంతంలో నెలకొన్న డంప్ యార్డ్ తో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేపథ్యంలో అనేక పోరాటాలు జరిగాయని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇదంతా జరిగిందని, ప్రస్తుతం అక్కడి ప్రాంత ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని బయోమైనింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామని దీనివల్ల చెత్తను
పూర్తిస్థాయిలో తొలగించి మళ్లీ వాటిని ఉపయోగపడేలా రీసైక్లింగ్ చేయడం మున్సిపాలిటీకి ఆదాయం సమకూరడం లాంటి చర్యలను ప్రభుత్వం చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోలిపూర్ కౌన్సిలర్ కృష్ణవేణి, స్థానిక నాయకుడు పులిమామిడి శ్రీశైలం గౌడ్, అదేవిధంగా పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, రాజేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బయో మైనింగ్ అనేది ఇప్పటికే పేరుకుపోయిన పట్టణ ఘన వ్యర్థాలను వేరుచేసే ప్రక్రియ అని, ఇది లెగసీ డంప్ సైట్‌లను శుభ్రం చేయడంలో సహాయపడుతుందని అన్నారు. మెరుగైన ఉపయోగం కోసం శాస్త్రీయంగా తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందని తెలిపారు. ఈ రోజుల్లో ఈ ప్రక్రియ చాలా కీలకమైనదనీ నిజానికి నగరం వెలుపల ఉన్నట్లు భావించబడిన డంప్ యార్డుల వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలు అనేక రుగ్మతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీటి పరిష్కారం కోసం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాంకీ సంస్థ ద్వారా బయో యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనికోసం స్థానిక కౌన్సిలర్ కృష్ణవేణి స్థానిక నాయకులు శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన కూడా జరిగిందని అక్కడ యూనిట్ ఏర్పాటు అవుతుందని చెప్పారు. రెండున్నర కోట్ల రూపాయల సామర్థ్యం గల ఈ యంత్రం ద్వారా రోజుకు 50 టన్నుల చెత్తను శుభ్రం చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని తెలిపారు.సోలిపూర్ వద్ద ప్రస్తుతం ఈ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని మరో ఆరు నుండి తొమ్మిది నెలల్లో స్థల మార్పు కోసం కూడా ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో చెత్తను రీసైకిలింగ్ చేసి మళ్లీ అది ఉపయోగపడే విధంగా మున్సిపాలిటీకి ఆదాయం తెచ్చే విధంగా కూడా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. గత ప్రభుత్వంలో పాలకవర్గం




ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఉన్నప్పటికీ పాలనపరంగా వారికి అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ఉత్సవ విగ్రహాల్లా ఉండాల్సిన అవసరం వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఉండవని రాజకీయాలకు పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి అభివృద్ధి పనులు చేపట్టవచ్చని అన్నారు.

# జూన్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణి చేస్తాం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**ఇండ్ల కేటాయింపుల్లో తీవ్ర అవకతవకలు..**
**నిజమైన అర్హులను గుర్తిస్తాం..**
**అధికారులు, మీడియా,ప్రజా ప్రతినిధుల తదితరుల సాయంతో ఇళ్ల పంపిణీ..**
**కేటాయింపుల్లో అర్హులు ఉంటే తీసేయం..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఓట్ల ఆశ కోసం అనర్హులకు ఎంతోమందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించిందని అధికారులపై ఒత్తిడి తెచ్చి తలుపులు మూసుకుని మరి లబ్ధిదారులను ఎంపిక చేశారని ఇది చాలా ఘోరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు తమకు అనుకూలంగా ఉన్న వారికి ఇళ్లను కేటాయించాలని ఆరోపించారు. అర్హులను ఎంపిక చేయకుండా ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని వాటన్నిటిని ఇప్పటికే జిల్లా కలెక్టర్ అదేవిధంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లామని చెప్పారు. త్వరలోనే అర్హులను గుర్తించి పార్లమెంటు ఎన్నికల తర్వాత జూన్ చివరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో అర్హులు ఉంటే వారిని తీసివేయమని స్పష్టం చేశారు. అర్హులు ఉంటే వారికే ఇల్లు దొరుకుతుందని అనర్హులు ఉంటే వారిని తీసేసి అర్హులకు ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. పట్టణంలో ఎన్నో సంచార జాతుల వాళ్ళు జీవిస్తున్నారని ఉండడానికి కనీసం నివాసం లేక పూరి గుడిసెల్లో, చెట్ల కింద జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంచార జాతుల్లో ముఖ్యంగా మందుల వాళ్లు,డక్కలి, పూసలొల్లు, ఇళ్లల్లో పాచి పని చేసేవారు ఇలా అర్హులు ఎందరో ఉన్నారని వాస్తవానికి వారికి ఇండ్లు దక్కాలని అన్నారు.త్వరలోనే ఎన్నికలు ముగిశాక అధికారులతో మాట్లాడి ఇండ్ల పంపిణీ పై పూర్తి శ్రద్ధ తీసుకుంటామని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పిసిసి సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్,కృష్ణవేణి,అందె మోహన్, శ్రీశైలం గౌడ్ రాజేష్ నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీరైనా ఇవ్వండి

## ప్రభుత్వానికి హరీశ్‌రావు వినతి



ప్రజావినికిడి హైదరాబాద్: పంటలకు సాగునీళ్లు ఎలాగూ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలకు కనీసం గొంతు తడుపుకోవడానికి మంచినీళ్లయినా ఇవ్వాలని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో తాగునీటి సమస్యలపై 'ఎక్స్' వేదికగా బుధవారం ఆయన స్పందించారు. "రాష్ట్రం గొంతెండిపోతోంది. గుక్కెడు మంచి నీళ్ల కోసం ప్రజలు రోడ్లెక్కుతున్నారు. ఖాళీ బిందెలతో ధర్నాలు చేస్తున్నారు. ట్యాంకర్ల కోసం ఎదురు చూస్తున్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి, దృశ్యాలు ఎప్పుడూ కనిపించలేదు. మారుమూల తండాల్లోనూ మిషన్ భగీరథ జలధార సమృద్ధిగా వచ్చేది. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలపై ప్రభుత్వం సత్వరమే దృష్టిపెట్టాలి" అని హరీశ్‌రావు కోరారు.

### ప్రశాంత్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆసుపత్రి పాలైన 24 మందిలో ప్రశాంత్ అనే విద్యార్థి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో చదువుకుంటున్న పేద బిడ్డల సంక్షేమం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కనీస ఆలోచన లేదని విమర్శించారు. ప్రశాంత్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని దీనికి పూర్తి బాధ్యత వహించి వారి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' వేదికగా బుధవారం ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బ్యాలెట్‌తో ఎన్నికలంటే భాజపాకు భయమెందుకు?


**ఈవీఎంలపై జనాలకు విశ్వాసం లేదు**
**దక్షిణ భారతంపై మోదీకి చిన్నచూపు**
**రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు**
**వయనాడ్ ప్రచార సభలో**
**సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని, మనదేశంలో బ్యాలెట్ ఎన్నికలంటే భాజపాకు, ప్రధాని మోదీకి భయమెందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో బుధవారం ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బహిరంగ సభలో ప్రసంగించారు. మీడియాతో కూడా మాట్లాడారు. "ఈవీఎంలపై జనాలకు నమ్మకం లేదు. కేవలం భాజపాకే నమ్మకం ఉంది. 'మోదీ ఉన్నారు.. ఈవీఎంలు ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాదు' అని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో భాజపా నేతలు అన్నారు. జనం కోరుకున్నట్లు బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహిస్తే అసలు గెలుపు ఎవరిదనేది తేలుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు. రాబోయే 20 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉంటారు. రాహుల్ ఇక్కడి నుంచి ఎన్నికైతే కేరళ, వయనాడ్ అభివృద్ధికి వరదలా నిధులు వస్తాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మోదీకి సహకరిస్తూ భాజపాకు మద్దతిస్తున్నారు. ప్రజలు పిచ్చోళ్లు కాదు. తెలివైన వారు. సరైన నిర్ణయం తీసుకుని ఓటు వేస్తారు. దేశ ప్రజలు నరేంద్ర మోదీని రెండుసార్లు ప్రధానిని చేస్తే దక్షిణ భారతదేశానికి ఆయన ఏం చేశారు? దక్షిణ భారతం దేశంలో భాగం కాదా? గత పదేళ్లుగా మోదీ మాకు (దక్షిణ భారతానికి) నిధులు, బుల్లెట్ రైలు, సబర్మతీ రివర్‌ఫ్రంట్ వంటి ప్రాజెక్టులు ఎందుకు ఇవ్వడం లేదు? ఈరోజు ఓట్ల కోసం ఆయనకు ఈ ప్రాంతం గుర్తుకొచ్చింది. రాష్ట్రపతి, హోంమంత్రి, రక్షణ మంత్రి వంటి కీలక పదవుల్ని ఈ ప్రాంత వాసులకు ఆయన ఎందుకు ఇవ్వలేదు? ఈ ప్రాంతాన్ని భాజపా వేరుగా చూస్తోంది. మమ్మల్ని ప్రధాని సరైన రీతిలో గౌరవించనప్పుడు మా ఓట్లను ఎందుకు అడుగుతున్నారు? అవినీతి గురించి మోదీ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. హిమంత బిశ్వశర్మ, అజిత్‌పవార్ వంటి నేతలను పక్కన పెట్టుకుని అవినీతి గురించి మోదీ మాట్లాడటం సరికాదు. మద్యం కుంభకోణంలో రూ.వందకోట్ల అవినీతి జరిగిందని కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. అదే మద్యం వ్యాపారులు రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్లు ఎన్నికల బాండ్ల పేరుతో ఇచ్చారు. అది లీగల్ అవినీతా" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ, మణిపుర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారు. భాజపాతో పోరాడుతున్న ఆయన కాకుండా ఇంకెవరు ప్రధాని అవుతారు? వయనాడ్ ప్రజలు ఒక ఎంపీని ఎన్నుకోవడానికి ఓటు వేయడం లేదు. ఈ దేశానికి కాబోయే ప్రధానిని ఎన్నుకోవడానికి వేస్తున్నారు.

# గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం.. విద్యార్థి మృతి




**ఏప్రిల్17 ప్రజావినికిడి:**
భువనగిరి ప్రభుత్వ గురుకుల హాస్టల్ లో బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా పులిహోర తిన్న 24మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జిబ్‌లక్‌పల్లికి చెందిన ప్రశాంత్ మృతి చెందాడు.
కాగా, ఈ నెల 12వ తేదీన బ్రేక్ ఫాస్ట్ కోసం కలిపిన పులిహోరను విద్యార్థులకు అందించారు. దీంతో 24 మంది విద్యార్థులు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. విషయం గమనించిన యాజమాన్యం అందరినీ దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ అతను మరణించాడు.

## ఇది ప్రభుత్వ హత్యే: ప్రవీణ్ కుమార్

గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ గురుకుల పాఠశాల కార్యదర్శి బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఆ పసి బాలుడి చావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇంతకంటే ఇంకేమైనా ఘోరం ఉంటదా? అని ప్రశ్నించారు.గురుకుల పాఠశాలల్లో క్షేత్ర స్థాయి నియంత్రణ లోపించిందని, వ్యవస్థను చక్కదిద్దండి అని తాను ఎన్నో సార్లు వేడుకున్నా సీఎం రేవంత్ గుండె కరగడం లేదని విమర్శలు గుప్పించారు. పాఠశాలల్లో కౌన్సిలర్లు పెట్టమని వేడుకున్న కరుణించే నాథుడే లేడని, గత నాలుగు నెలలు ప్రతీకార రాజకీయాలకు మాత్రమే కాంగ్రెస్ పరిమితమైందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఈ చేతకాని కాంగ్రెస్‌ను అర్జంటుగా ఇంటికి పంపిద్దామని పిలుపునిచ్చారు. మన బిడ్డల ప్రాణాలను మనం కాపాడుకుందామని రండి అని కోరారు.

# రాబిన్ హుడ్ వేటకు డేట్ సెట్టయ్యింది!




యువ హీరో నితిన్ ఈసారి ఎలాగైనా రాబిన్ హుడ్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకోవాలని సిద్ధమవుతున్నాడు. తనకు ఇదివరకే మంచి సక్సెస్ అందించిన దర్శకుడు వెంకీ కుడుముల ఈసారి సరికొత్త స్టైల్ తో నితిన్ చూపించబోతున్నట్లుగా అర్థమవుతుంది. వీరి కాంబినేషన్ లో ఇంతకుముందు వచ్చిన భీష్మ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈసారి దర్శకుడు కమర్షియల్ ఎలిమెంట్స్ లోనే మంచి హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను కూడా చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. రాబిన్ హుడ్ సినిమాలో నితిన్ లుక్కుతోనే మెస్మరైజ్ చేస్తున్నాడు. గతంలో ఎప్పుడూ లేనంత హై స్టైలిష్ యాక్షన్ తో కనిపించబొతున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుంది అనే విషయంలో చాలా రకాల గాసిప్స్ వైరల్ గా మారాయి. అయితే మొత్తానికి విడుదల డేట్ విషయంలో నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఒక అఫీషియల్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. రాబిన్ హుడ్ సినిమాను డిసెంబర్ 20వ తేదీన గ్రాండ్ గా విడుదల చేయబోతున్నట్లుగా తెలియజేశారు. ఇక పోస్టర్ లో కూడా నితిన్ క్యాప్ తో స్టైలిష్ బైక్ పై సీరియస్ గా కూర్చున్న విధానం కూడా ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ సినిమాలో అతను పవర్ఫుల్ హీరోగా కనిపిస్తాడని సమాచారం. ఇక కథలో ఒక మంచి సందేశం కూడా హైలెట్ కాబోతున్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు వెంకీ కుడుముల ఎలాంటి సినిమా చేసిన కూడా అందులో మంచి ఎంటర్టైన్మెంట్ కూడా ఉండేలా చూసుకుంటాడు. అతని మొదటి సినిమా చలో కామెడీ డ్రామాగా వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక నితిన్ తో చేసిన భీష్మలో వ్యవసాయానికి సంబంధించిన అంశంతో పాటు కామెడీ సీన్స్ కూడా హైలెట్ అయ్యాయి. ఇక ఈసారి రాబిన్ హుడ్ సినిమాలో మరో మంచి కథాంశంను హైలెట్ చేస్తూనే తనదైన శైలిలో ఎంటర్టైన్మెంట్ కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ చాలా గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఇప్పటికే సగానికి పైగా సినిమా షూటింగ్ పూర్తయింది. రీసెంట్ హీరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ కూడా అట్రాక్ట్ చేసింది. ఇక ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్ వెన్నెల కిషోర్ లాంటి వారు కూడా ముఖ్యమైన పాత్రలలో నిపించబోతున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నాడు. ఇప్పటికే కొన్ని ట్యూన్స్ కూడా సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. త్వరలోనే మొదటి సాంగ్ విడుదల చేసే అవకాశం ఉంది. మరి రాబిన్ హుడ్ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద నితిన్ కు ఎలాంటి సక్సెస్ ను అందిస్తుందో చూడాలి.

# బన్నీ రిఫరెన్స్.. రావు రమేష్ కొడుకు ప్రేమ పాట!!




రెండు తెలుగు రాష్ట్రాల సినీ ప్రియులకు సుపరిచితమైన రావు రమేష్ ఇప్పుడు హీరోగా మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొత్త బంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, అ ఆ, కేజీఎఫ్.. అలా అనేక చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రల్లో తనదైన యాక్టింగ్ తో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించారు రావు రమేష్. ఇప్పుడు తన వయసుకు తగ్గ కథ, క్యారెక్టర్ సెట్ అవ్వడంతో హీరోగా మారి సినిమా చేస్తున్నారు. సీనియర్ నటి ఇంద్రజ ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తున్న ఈ సినిమా వేసవి ఎంటర్టైనర్ గా మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మేకర్స్ కొన్ని రోజుల క్రితం ప్రమోషన్లు ప్రారంభించారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్, నేనే సుబ్రమణ్యం సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే జోష్ లో మేకర్స్ శ్రీరామనవమి స్పెషల్ గా నేడు సెకండ్ సింగిల్ మేడమ్ సార్ ను రిలీజ్ చేశారు. సోషల్ మీడియాలో ఇప్పుడు ఫుల్ వైరల్ గా మారిన ఈ పాట.. మ్యూజిక్ లవర్స్ ను తెగ ఆకట్టుకుంటోంది. ఎనర్జిటిక్ గా, రొమాంటిక్ గా సాంగ్ బాగుందని నెటిజన్లు చెబుతున్నారు. సిద్ శ్రీరామ్.. ఎప్పటిలానే పాటకు ప్రాణం పోశారని కామెంట్లు పెడుతున్నారు. భాస్కర్ భట్ల లిరిక్స్, కళ్యాణ్ నాయక్ మ్యూజిక్.. రెండూ క్లీన్ గా ఉన్నాయని అంటున్నారు. విజువల్స్ తో పాటు ఓవరాల్ గా సాంగ్ అందరినీ అట్రాక్ట్ చేస్తుందని చెబుతున్నారు. అయితే లిరికల్ వీడియోలో అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి జంటగా కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ బాగానే పండినట్లు అనిపిస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ అభిమానిగా అంకిత్ కొయ్య కనిపించనున్నారు. అందుకే అల్లు అర్జున్ సినిమాల్లో హీరోయిన్ ఇంట్రడక్షన్ సన్నివేశాలను ఊహించుకుంటూ తన ప్రేమ పాటను అంకిత్ పాడుకున్నట్లు అర్థమవుతోంది. మూవీలో రమ్య పసుపులేటి గ్లామర్ షో బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. పాట విడుదల సందర్భంగా మారుతీ నగర్ సుబ్రమణ్యం దర్శక నిర్మాతలు మాట్లాడారు. "రావు రమేష్ గారి లుక్, ఆల్రెడీ విడుదల చేసిన టైటిల్ సాంగ్ నేనే సుబ్రమణ్యం మై నేమ్ ఈజ్ సుబ్రమణ్యం సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. ఇప్పుడు సన్నాఫ్ సుబ్రమణ్యంగా నటించిన అంకిత్ కొయ్య సాంగ్ విడుదల చేశాం. ఆయన పోషించిన పాత్రకు, అల్లు అర్జున్ గారికి సినిమాలో చిన్న కనెక్షన్ ఉంటుంది. అది ఏమిటనేది ప్రస్తుతానికి సస్పెన్స్. త్వరలో విడుదల తేదీ వెల్లడిస్తాం" అని చెప్పారు. ఇక లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహిస్తున్న మారుతీ నగర్ సుబ్రమణ్యం చిత్రాన్ని పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే క్రియేషన్స్ బ్యానర్లపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్, అజయ్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సురేష్ భీమంగని ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తుండగా.. ఎంఎన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపడుతున్నారు. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

# హరిహర వీరమల్లు టీజర్ వచ్చేస్తోంది




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కొత్త సినిమా 'హరిహర వీరమల్లు'కు సంబంధించిన తాజా అప్ డేట్ వచ్చేసింది. ఈ సినిమా టీజర్ ను త్వరలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఎప్పుడు విడుదల చేస్తారనే విషయాన్ని అధికారికంగా వెల్లడించనప్పటికీ టీజర్ విడుదలకు సంబంధించి ఈ సినిమా మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కు హాజరుకాలేక పోతున్నారు. దీంతో షూటింగ్ మొదలై చాలా రోజులు అయినప్పటికీ హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఇంకా సగం కూడా కాలేదని తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఓ పోస్టర్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. 'మీ ముందుకు ధర్మం కోసం యుద్ధం త్వరలో..' అంటూ పవన్ కల్యాణ్ ఫొటోతో ఈ పోస్టర్ ను రూపొందించారు. హరిహర వీరమల్లు సినిమాకు క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తుండగా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. క్రిష్ టీం ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలతో పవన్ కల్యాణ్ అభిమానులలో హరిహర వీరమల్లు సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## నా జీవితంలో శివుడు అద్భుతాలు చేశాడు: తనికెళ్ల భరణి



తనికెళ్ల భరణి .. రచయితగా ఆయన అనేక సినిమాలకు పనిచేశారు. ఆ తరువాత నటుడిగా .. దర్శకుడిగా తన ప్రతిభను చాటుకున్నారు. 'ఆటగదరా శివా' అంటూ ఆయన సరళమైన భాషలో జీవన సత్యాలను అందించారు. తాజాగా ఒక యూ ట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను గురించి ప్రస్తావించారు.

"శివుడు నా జీవితంలోకి వచ్చాక అద్భుతాలు జరిగాయి. 'ఆటగదరా శివా 'ను దేశం నలుమూలలా పాడాలని ఉందని శివయ్యతో అనుకున్నాను. అవకాశం కల్పిస్తే వివిధ దేశాలలోని తెలుగు వాళ్లకి ఈ సాహిత్యాన్ని వినిపిస్తానని మనసులోనే శివయ్యకి చెప్పుకున్నాను. ఆశ్చర్యం ఆ తరువాత నేను అనేక దేశాలలో పర్యటించాను. అక్కడి స్టేజ్ లపై 'ఆటగదరా శివా'ను పాడాను" అని అన్నారు. " ఆ తరువాత ఒకసారి మా ఫ్యామిలీ అంతా కలిసి 'తంజావూరు' వెళ్లాము. కానీ అక్కడ కొన్ని కారణాల వలన బంద్ జరుగుతోంది. భోజనం కాదు గదా .. కనీసం కాఫీ కూడా దొరికే పరిస్థితి లేదు. మధ్యాహ్నం 2 అవుతోంది .. మాకు విపరీతమైన ఆకలి వేస్తోంది. ఆ సమయంలో నేను తెలిసిన ఒక హొటల్ వ్యక్తి మమ్మల్ని తీసుకుని వెళ్లి .. మాకు ఇష్టమైన భోజనం వండి పెట్టాడు. ఇదంతా శివయ్య కృప కాక మరేమిటి? " అంటూ ఆ సంఘటనను మరోసారి గుర్తుచేసుకున్నారు.

## ఆ విషయంలో విద్యాబాలన్ నాకు స్ఫూర్తి..: పరిణీతి చోప్రా



ముంబయి: వివాహం తర్వాత 'అమర్‌సింగ్ చంకీల' సినిమాతో తొలి విజయాన్ని అందుకున్నారు నటి పరిణీతి చోప్రా ఈ సినిమా సక్సెస్‌లో భాగంగా తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.సినిమా విశేషాలు, తనపై వచ్చిన వదంతుల గురించి మాట్లాడారు.

"ఇంతియాజ్ అలీ నన్ను సంప్రదించినప్పుడు.. అమర్‌జ్యోత్ కౌర్ పాత్ర కోసం 15 కేజీల బరువు పెరగాలని తెలిపారు. మేకప్ వేసుకోకూడదన్నారు. దానిని నేను అంగీకరించా. స్క్రీన్‌పై లావుగా కనిపిస్తే కెరీర్ అక్కడితో ఆగిపోయినట్లేనని చాలామంది అన్నారు. నటి విద్యాబాలన్‌ను స్ఫూర్తిగా తీసుకున్నా. ఎన్నో విమర్శలు వచ్చినపప్పటికీ వాటిని ఏమాత్రం లెక్క చేయకుండా 'డర్టీ పిక్చర్' కోసం ఆమె బరువు పెరిగారు. అదేవిధంగా నేనూ పాత్ర కోసం సన్నద్ధమయ్యా. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండేళ్లు శ్రమించా. ఎన్నో ఆఫర్స్ వదులుకున్నా. ప్రెగ్నెన్సీ, ప్లాస్టిక్ సర్జరీ రూమర్స్ ఎదుర్కొన్నా. బరువు పెరగడంతో నేను నాలా కనిపించలేకపోయా. కెమెరా ముందుకు రాలేదు. రెడ్ కార్పెట్ ఈవెంట్స్‌లో పాల్గొనలేదు. అందుకు నేనేమీ బాధపడటం లేదు. ఎందుకంటే నాకు రెడ్ కార్పెట్ ఈవెంట్స్ కంటే చంకీల లాంటి గొప్ప చిత్రాలే కావాలి" అని ఆమె చెప్పారు.రాఘవ చద్ధాను వివాహం చేసుకోవడం గురించి మాట్లాడుతూ..

"రాఘవ్‌ను తొలిసారి చూసినప్పుడు.. అతడు రాజకీయ నాయకుడనే విషయం నాకు తెలియదు. పాలిటిక్స్ నేను పెద్దగా ఫాలో కాను. ఇప్పుడిప్పుడే రాజకీయాలపై అవగాహన తెచ్చుకుంటున్నా. ఆయనకు సినిమాలపై అంత ఆసక్తి లేదు. చివరగా ఎప్పుడు సినిమా చూశారో నాకు తెలియదు" అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613